వూరు మొత్తానికి ఎత్తుగా ఉన్న భవంతి. ఏనాడ టానికి విచిత్రంగా కూడా కనిపిస్తుంది. దాని ముందున్న బజార్లో గుండా ఆ భవంతి కో ప్రక్కగా వస్తూ చూస్తే — భవనాని కున్న పోటు వచ్చే మే జవాన్ని మింగ టానికి నోరు తెరుచు క్కూర్చు న్నట్టు తోస్తుంది. ఆ పోటుకు పైగా ఉన్న దాని దీర్ఘమైన భాగం ఏదో క్రూర జంతువు ముడు చుకు కూర్చున్నట్టుగా కనిపిస్తుంది. ఆ పోటు ముందు భాగంలో ఉన్న తెల్లటి సిమెంటుతో నిర్మించ బడిన గుండ్రటి స్తంభాలు ఆ క్రూర జంతువు నోటి తాలూకా కోరల్లా కనిపిస్తాయి.

కోరలా కనిపించే ఆ సిమెంటు స్తంభానికి ఆనుకుని హనుమంతయ్య నేల మీద చతికిల పడ్డాడు.

పోటు నేల భాగానికి ఎర్రటి రంగు వేయబడి ఉంది. హనుమంతయ్యకు ఆ ఎర్రటి రంగు తెరచు కున్న జంతువు నోటి రంగులా కనిపించిందో లేదో గాని, దారి పోయే మనుషులకుమాత్రం అలాగే ఆ క్రూర జంతువు నోటిలో చతికిల బడినట్టుగా స్ఫురి స్తుంది.

హనుమంతయ్య నీరు కాయ రంగులో ఉన్న పంచె కట్టాడు. చిరిగిన బనియన్ వేసుకున్నది ధరించాడు. ఆలవి భుజం మీదున్న పంచె ఉండలా మెలికలు తిరిగి ఉంది. అలవకు ముందే దాన్ని ఆయన తలకు చుట్టుకొని ఉండాలి.

గడ్డం పూర్తిగా మెరిసి ఉంది. క్షవరం చేయించుకొని ఏ పది రోజులో అయినట్టుగా తోస్తుంది. అక్కడక్కడ మిగిలిన వెంట్రుకలు అంతకుముందు పుట్టిన దంపోగకు చిక్కుల్లో కొక్కులుగా అతుక్కుని అంచి తెల్లటి తల భాగం మీద తెలుపు, నలుపూ గీటు అర్థంకాని ఆర్టిస్టు గీసినట్టుగా ఉన్నాయి.

కళ్ళు పీక్కుపోయి ఉన్నాయి. పరిశీలించి చూస్తే కొన్ని నీరు క్రమ్మినట్టు కూడా కనిపిస్తున్నాయి.

మనిషి పొట్టిగా ఉన్నాడు. పెనుక లావుగా ఉన్నా దేమో — కండరాలు కృశించి వ్రేలాడ బున్నాయి.

అతనికి కొంత దూరంలో ఒక బల్ల మీద గురుస్వామీ, రంగనాథం కూర్చుని ఉన్నారు.

రంగనాథానికి పెద్దగా ఒక పిలకా, ముందు ఎత్తు గున్న పళ్ళూ ఉన్నాయి. మెడ సన్నగా ఉంది. సన్నగా ఉన్న మెడ క్రింద లావుగా గుండ్రంగా ముందుకు పొడుచు కొచ్చిన ఏదో ఎముక ఉంది. ఆయన మాట్లాడుతుంటే అది విచిత్రంగా క్రిందికీ, మీదకీ కదులుతుంది. ఆయన మాట్లాడుతూ అప్పుడప్పుడు నడుమును నాజూగ్గా వూపుతాడు. సంతోషంలో కుక్క తోకాడించినట్లుగా ఆయన కదలికలు చూసే వారికి కనిపిస్తాయి.

గురుస్వామి పశువుల కొట్టంలోని గూటంలా ఉంటాడు. తల శరీర భాగంతో చూస్తే చాలా చిన్నదిగా కనిపిస్తుంది. తల భాగం నుండి క్రిందికి పోయిన కొలదీ ఆయన లావుగానే ఉం టాడు.

జగన్నాథంగారి జీతగాడు గురుస్వామిని చూసి నప్పుడల్లా అనుకుంటాడు — ఈయన కుదేసే గూటంలా ఉంటాడని!

● ● ●

"ఆలోచించవయ్యా హనుమంతయ్యా నీ పరి స్థితి ఆవే దేముంది ఈ దేశం పరిస్థితులే రోజు రోజుకీ దిగజారి పోతున్నాయి. ఒకప్పుడు ఎంత చక్కగా బ్రతికిన కుటుంబమయ్యా నీది? పిదప కాలం మొచ్చి ఇలా అయ్యింది గానీ ..." రంగనాథం అని నడుం అటూ ఇటూ వూపాడు.

ఆ మాటలకు గురుస్వామి చెకచెకమని నవ్వాడు "ఎవరికి తెలియని సంగతి. బజారులో ఏ బిచ్చ గాడు కనిపించినా అటు హనుమంతయ్యగా రింటికి వెళ్ళండా—కడుపు నిండుతుంది. ఆయన భార్య అన్నపూర్ణరా. కలిగిన దాంట్లో లేదనకుండా పెడు తుంది అనేవాళ్ళు. ఆ కలమే పేరు లేవయ్యా హనుమంతయ్యా "అని మరలా గురుస్వామి నవ్వాడు.

"నిజమే నమకో ... అయినా ఇంకా భూమిని నమ్ముకు ఎందుకు బ్రతుకుతున్నా వయ్యా తుఫాను వెంట తుఫాను. తుఫాను వెంట తుఫాను. నోటి కందబోయే పంట కాస్తా నేలమట్టం మవుతుండె. ఆ కంటేరవం అగ్రహారంలో మా నియ్యంకు దేం చేశాడో తెలుసా ... ఉన్న కొండ్ర కాస్తా అమ్మేసి బాంకులో వేసుకున్నాడు. హాయిగా పిల్లల్ని చదివించు కుంటున్నాడు. ఇంట్లో సట్టేంట ఏమిటి ... చక్కగా పీటం వేసు కూర్చుంటున్నాడు ..."

"భలే ... అలా ఉండాలయ్యా"—గురుస్వామి అందుకొని వెంటనే అన్నాడు

## బొల్లిముంత నాగేశ్వరరావు

"కాదంటే ఏమిటయ్యా—ఏడాది పొడుగు చాకి రీచి ఏరెల్లు కెళ్ళిందని ఈ భూమిన్ని నమ్ముకుంటే అంతేనయ్యా."

హనుమంతయ్య వారి మాటల్ని శ్రద్ధగా వింటు న్నాడు.

"ఏదో మనిద్దరం కాళ్ళావేళ్ళా పడి బ్రతిమలాడితే ఆ నోటు తాలూకూ పైకొన్ని చెల్లేసుకుని మిగతా దిచ్చి ఆ చేను తీసుకోవటానికి అంగీకరించాడుగానీ, లేకుంటే ఈ రోజుల్లో, ఈ భూ సంస్కరణల వ్యవహారాల్లో ఆయ నిప్పటికీ మునగానాం, తేలానాంగా ఉన్నాడు!" గురుస్వామి మెల్లిగా చెప్పాడు.

"ఇంకా మెల్లిగా మాట్లాడవయ్యా బాబూ! ఆయన కినిపిస్తుంది! మనం హనుమంతయ్య పక్షం అని తెలిస్తే ఇప్పుడు దాకా పట్టుకొచ్చిన వ్యవహారం కాస్తా రసాభాస అవుతుంది!" రంగనాథం మరింత మెల్లిగా అన్నాడు. తన మామూలు ధోరణిలో నడుం కాస్సేపు వూపాడు!

హనుమంతయ్య కంతా నిజంగానే తోచింది! ఇప్పుడు తానా చేను అమ్మకపోతే రెండ కూతురు పెళ్ళి ఆగిపోతుంది! కట్నంగా ఇచ్చే ఐదువేలూ రొక్కం గానే కావాలని పెళ్ళి కొడుకు పట్టుబడుతున్నాడు. తా నీ క్షణం ఐదువేలు ఎక్కడైనా తేవాలంటే అసాధ్యమయిన పని! ఒక వేళ ఏ షావుకారు దగ్గరైనా తెస్తే అసలు తీర్చట మలా ఉంచితే తన సంపాదన మొత్తం వడ్డీకే సరిపోతుంది!

పెద్దవాడి చదువుకు చేసిన బాకీ ఇంతవరకు తీర లేదు, అది అంజనేయుడి తోకలా అలా అలా పెరిగి పోతుంది! దాన్ని మొత్తంగా రెండుసార్లు తిరగ వ్రాయటం జరిగింది. రెండుసార్లూ గురుస్వామే వ్రాశాడు! ఇప్పుడా నోటు బాపతు చెల్లవేసుకుని మిగతాది, చేను తన పేర వ్రాస్తే ఇస్తానని జగ న్నాథం కూర్చున్నాడు.

ఇంతలో ఇంట్లోంచి జగన్నాథం రానేవచ్చాడు!

మనిషి గంభీరంగా లావుగా ఉన్నాడు. ఖద్దరు లాల్చీ మోకాళ్ళ క్రిందదాకా వేశాడు! కట్టుకున్న పంచెకు బెత్తెడు వెడల్పు అంచు ఉంది. నెత్తిమీద జుట్టు సగం వరకూ ముందు భాగం లోని అడ్డంగా అరగిసినట్టు రాలిపోయాయి. వెనకభాగంలో సగం అలాగే ఉన్నాయి. ఉన్న వెంట్రుకల్ని చక్కగా కత్తి రించుకుని వెనక్కి దువ్వుకున్నాడు. గడ్డం నున్నగా ప్రతి రోజూ మంగలి రామచంద్రుడు గీసిపో తుంటాడు. రామచంద్రుడు ఆయనకు ఇంటి మంగలి!

జగన్నాథంగారి రోజూ కార్యక్రమం మంగలి రామచంద్రుడి గడ్డం పనితోనే ప్రారంభ మవు తుంది.

ప్రొద్దున్నే జగన్నాథం లేచేసరికి ఆ భవంతి ముంగిట్లో రామచంద్రుడు కత్తి నూరుతూ కూర్చుం టాడు. అనవసరమైన విశేషాల్ని, అప్పు డప్పు డవసరమయ్యే విషయాల్నీ గడ్డం చేస్తూ రామ చంద్రుడు జగన్నాథం ముందు ఏకరువు పెడతాడు.

సరిగ్గా నాలుగు రోజుల క్రితం రామచంద్రుడు అవసరమైన విషయాల్ని అయ్యగారు ముందు ఏకరువు పెట్టాడు.

" ... ఇంకా హనుమంతయ్యగోరి పనేముందండి! ఉండాయన్నీ బాకీ లేనంటగా — నిన్నటి రోజున అరమ్మాయి ఆదే ... రెండో అమ్మాయి పెళ్ళి కుదిరింది. ఆ పెళ్ళికొడుకు ఏదో రోడ్ల పనుల మీద మేస్త్రీనంట! తపాదిక్క ... ఆయన గోరు ఐదేలూ రొక్కం పడితేనే పెళ్ళన్నాడు. ఇంట్లోనేమో పొలం అమ్మేసెయ్యమని గోల...'


జగన్నాథం గారికి ఆ కాస్త సమాచారం చాలు! వెంటనే రంగనాథాన్నీ, గురుస్వామినీ పిలిపించాడు. రంగనాథమూ, గురుస్వామీ హనుమంతయ్యను పిలిపించారు.


తెర వెనుక కార్యక్రమం చాలా అయ్యాక —

జగన్నాథం పోటు స్తంభాన్ని ఆనుకుని చతికిల పడ్డ హనుమంతయ్యను చూసి —

"ఏం హనుమంతయ్యా ... వీళ్ళిద్దరూ నా పీకల మీదికి అవసరమైన రిక్కు తీసుకొచ్చారయ్యా! నాకు పొలం వద్దు బాబో అంటే ఎలాగయినా తీసు కోవా లంటారు. నాకేమీ పాలుపోవటం లేదు. అన్నట్లు రంగడు కూడా నీ పొలం కొంటానని కబురు పెట్టా డటగా?"

"పెట్టాడండి. ఏదో ఎరిగినప్పట్నించి కాస్తకూ, కూస్తకీ తమ దగ్గరకే వస్తుంటినాయె. ఈ రోజు పొలం తమరికి చెప్పకుండా ఎలా అమ్మను. మీ మీద ఎంతైనా సరే ఎక్కువ ధరే పెడతానన్నాడు. కానీ నేనే సమాధానం ఈయలేదు ..." హనుమంతయ్య మెల్లిగా చెప్పాడు.






'అంతదాకా ఎదిగొచ్చిన మాట పిల్ల వెధవ్'— జగన్నాథం అని రంగనాథం వంక చూశాడు! రంగనాథం నవ్వుతూ నడుము అటూ ఇటూ త్రిప్పాడు. గురుస్వామి బెకబెకమని నవ్వాడు.

"ఇంతకీ నువ్వు పొలం అమ్మే సంగతి వాడికి ఎలా తెలిసింది?" జగన్నాథం మరలా ప్రశ్నించాడు!

"మన రామచంద్రుడు చెప్పాడంట!"

"ఆరి నీడిని గోతిలో పెట్టా ... క్షవరాలు చేయటమేమిటో, వాడి పనేమిటో చూసుకోడుకదా... పిల్లిమీద పిల్లి — పిల్లిమీద ఎల్లి అంటూ ఏవో కబుర్లు చెపుతూనే ఉంటాడు" జగన్నాథం నవ్వుతూ అన్నాడు.

మరలా రంగనాథమూ, గురుస్వామీ పెద్దగా నవ్వారు. ఆ సందర్భంలో నవ్వలేనిది ఒక్క హనుమంతయ్య మాత్రమే. ఆయన మనోపథంలో జగన్నాథం మాటలుగానీ, రామచంద్రుడి ఇంటింటి వార్తలు గానీ ఏవీ లేవు. ఇప్పుడు తా నమ్మబోయే పొలం ఎంత రేటు పలుకుతుందో. తను వ్రాసిన నోటు ఎంత మొత్తమవుతుందో. చివరికా పొలం జగన్నాథం గారికి అమ్మితే ముందు జీవితం ఎలా గడుస్తుందో— రెండో అమ్మాయి పెళ్ళికి కట్నమే కాకుండా పై ఖర్చు లెన్నవుతాయో అన్న విషయాలే క్షణక్షణమూ తిరుగుతున్నాయి.

హనుమంతయ్య నవ్వి చాలా రోజు లయ్యింది. ఎప్పుడో కడుపు పండినప్పుడు నవ్వాడు. కొడుకు పుట్టినప్పుడు నవ్వాడు — వాడు తప్పటడుగులు వేస్తూ బుడ్డి బుడ్డి మాటలు చెప్పినప్పుడు నవ్వాడు — వాడు పెద్దాడయ్యాక నవ్వటం ఆపేశాడు. వా డెదిగి ఎలా బట్ట కడతాడో, అందుకు తా నేమి చేయగలనో అనే ఆలోచనల్లో నవ్వటం మానేశాడు!

తర్వాత పుట్టిన ఇద్దరు కూతుర్లకూ నవ్వలేక పోయాడు. వాళ్ళు పుడుతూ ఏడ్చిన ఏడుపును శ్రద్ధగా విన్నాడు. ఆ ఏడుపు హనుమంతయ్యను ఏవేవో ఆలోచనల లోతుల్లోకి తీసుకపోయింది. అసలు పుట్టినందుకు వా రేడుస్తున్నారనీ, అందునా తనకు పుట్టినందుకు వా రేడుస్తున్నారనీ అనుకున్నాడు!

అప్పటినుండీ జీవితంలో ఎప్పుడూ నిండుగ నవ్వ లేక పోయాడు!

కొడుకు కష్టపడి చదువుతూ ప్రతి తరగతీ గట్టెక్కినప్పుడు నవ్వుదా మనుకున్నాడు కానీ తరగతులు గట్టెక్కి, నిరుద్యోగం సముద్రంలో పడి పిచ్చి వాళ్ళలా ఈదలేక కేకలు పెట్టే అనేక మంది కుర్రవాళ్ళ కంట పడుతుంటే నవ్వటం బుద్ధి పుట్టకని ఆపేసుకున్నాడు.

చదువుకున్న కొడుకు మోహన్ ఇప్పుడు నిరుద్యోగ సముద్రాన్నే ఈదుతున్నాడు.

ఈ సముద్రం ఈదేందుకు తనకొడుకుల్లాంటి ఇంకా అనేక మందికి క్రింద తెప్ప కర్ర లన్నా లేవు! ఉన్నవారి పిల్లలకైతే చివరి తరగతి గట్టెక్కగానే సిఫార్సులనే యంత్రాల కూతలతో, ధనం ఓడ రెడీగా లంగ రేసుకుని నిలబడి ఉంటుంది. వా రా ఓడమీ దెక్కి క్షణకాలంలో సముద్రం గుండా దూసుకుపోయి ఆవతలి తీరం చేరతారు.

మరి మోహన్‌కు తీరం దొరుకుతుందా? ఈది, ఈసిగి, అలసిపోయి ... మొన్న పేపర్లో వార్తలాగా, ఎక్కడెక్కడో లాడ్జిలో — ఎవరో నిరుద్యోగి తన చావుకు ఎవరూ కారణం కాదని, తన నిరుద్యోగమే ననీ, ఆ నిరుద్యోగానికి 'క్షేమం' కారణం తెలీదనీ ఏదో కాగితం రాసి ...

హనుమంతయ్య కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

తను కొద్దిగా చదువ గలడు—చిన్నప్పుడు పెద్దబాల శిక్ష పూర్తి చేశాడు.

ఆ శిక్ష తాలూకూ అక్షరాలు మనసులో నిలిచి పోయాయి. కొడుకు అప్పుడప్పుడు తెచ్చే పేపరు దీపం ముందు కూర్చుని రాత్రుళ్ళు చదువుతుండే వాడు.

'ఏం హనుమంతయ్యా! ఏదో ఆలోచనలో పడి పోయావు. ఏమిటి?' జగన్నాథం కంఠం చెవుల్లో మ్రోగింది. హనుమంతయ్య తెప్పరిల్లుకొని —

'ఇంకేముంది? అమ్మే పనే లేదు బాబూ! తమరికే అమ్మేస్తాను. తమరే కొనండి!' టపీమని లేచి నిలబడ్డాడు.

'సరే ... రంగనాథంగారూ! రేపు రిజిస్ట్రా రాఫీసుకు పోయి పనులు పూర్తి చేసుకు రండి.'

రంగనాథం సంతోషంతో నడుము అటూ ఇటూ త్రిప్పాడు. గురుస్వామి కువ్వలా నవ్వేడు.

* * *

తన ప్రాణమంతా భూమి మీదే ఉన్నా తను సృష్టించిన ప్రాణుల ప్రాణాల్ని నిలిపేందుకు గత్యంతరం లేని పరిస్థితుల్లో రంగనాథం, గురుస్వాముల ప్రోద్బలంతో ఆ నాడు హనుమంతయ్య పట్నంలో ఉన్న రిజిస్ట్రారు ఆఫీసుకు తరలిపోయేడు.

తానేదో సర్వస్వం కోల్పోయినట్లూ, జీవితం చివరి అంకంలో తన విషాదంతో కూడుకున్న ముఖాన్ని తెరలు లాగి రంగనాథం, గురుస్వాములు ప్రపంచానికి చూపిస్తున్నట్లూ, వారి వెనకే పట్నం నడుస్తూ హనుమంతయ్య ఆవేదన చెందేడు.

తండ్రి తనకు చనిపోతూ ఇచ్చిపోయింది మూడెకరాల మాగాణి. పది సంవత్సరాల క్రితం వరుసగా మూడేళ్ళు పంటలు పండక పోయేసరికి ఒక ఎకరం జగన్నాథానికే అమ్మాడు. మిగిలిన రెండెకరాల్లో ఒక అర ఎకరం పెద్దమ్మాయి పెళ్ళికి కట్నం క్రింద ఇచ్చాడు. అదీ తనకు భూమి నష్టంటూ అదే జగన్నాథానికి మూడు సంవత్సరాల క్రిందట అమ్ముకు పోయింది. ఇక మిగిలింది ఎకరమున్నర.

ఎప్పుడో పెద్దవాడి చదువుకు చేసిన రెండు వేల రూపాయల బాకీ రెండుసార్లు తిరగ వ్రాయటం జరిగింది.

రెండు సంవత్సరాలనుండీ వరుసగా తుఫాను రావటంతో చేతికి గింజ దక్కలేదు. అందినచోటల్లా తులమో ఫలమో అధికవడ్డీలకి అప్పులు చేసేడు.

తన గ్రామంలోనే రంగరావు అనే చిన్న షావుకారు. మొత్తంగా రొక్కం పోసి ఒకేసారి కొంటానని, జగన్నాథం పెట్టిన ధరకంటే ఎక్కువే పెడతానని తన మనుషులచేత కబురు పంపాడు. తా నాలోచిస్తున్న సమయంలో రంగనాథమూ, గురుస్వామీ ఒకేసారి ఇంటికి వూడి పడ్డారు. ఆ భూమిని జగన్నాథం గారికి అమ్మటం అన్ని విధాల మంచిదని, అలా అమ్మితే ముందు ముందు అండగ ఉంటాడనీ రెండు రోజు లదేపనిగ చెప్పారు.

జగన్నాథాన్ని కాదని తా నేమీ చేయలేని స్థితి.

రంగరావు చిన్న షావుకారు కొంటానని కబురు పెట్టడని గురుస్వామికి చెప్పాడు. అలాగైతే ముందు ముందు వ్యవహారం చెడుస్తుందనీ, ఎలాగో ఒప్పించి జగన్నాథమే కొనేట్లు తాము ఏర్పాటు చేస్తామని గురుస్వామి గట్టిగ హామీ ఇచ్చాడు!

హనుమంతయ్య నోరు మెదపలేదు.

● ● ●

"ఏం హనుమంతయ్యగారూ!" రిజిస్ట్రా[illegible] చాడు.

"ఏమిటండీ — వచ్చావు" హనుమంతయ్య సమాధానం —

"తను ఇష్టపూర్తిగ అమ్ముతున్నాడుగ."

"ఇష్టంగనే అమ్ముతున్నానండీ!"

"డబ్బు మొత్తం వచ్చినట్టేగ."

"ఆ ... వచ్చినట్టేనండి."

అప్పటికింకా పూర్తిగా మిగతా పైకం రాలేదు. అయినా హనుమంతయ్య వచ్చినట్టేనని అంగీకరించాడు!

"డబ్బూ, నోటూ అయ్యగారింటిదగ్గ రిస్తానన్నాడు—రేపు ఉదయమే వచ్చి పట్టుకుపో" రంగనాథం అన్నాడు.

వారు చెప్పిన ఆ రేపటి ఉదయాన హనుమంతయ్య మరలా వచ్చి కూర్చున్నాడు!

నవ్వుమాపుకుంటూ రంగనాథం రెండుపార్లు తిరగ వ్రాసిన నోటూ, నాలుగున్నర వేలూ హనుమంతయ్య చేతిలో పెట్టాడు. తిరగ వ్రాసిన నోటు ఆరువేల రూపాయ లయ్యిందనీ, ఎకరం ఏడువేల చొప్పున మొత్తం పదిన్నర వేలయ్యిందనీ, ఆరువేలూ చెల్లపోతే మిగతా నాలుగున్నర వేలూ చేతిలో పెట్టామనీ చెప్పాడు!


హనుమంతయ్య ఒక్కసారి హతాశయుడయ్యాడు! చినషావుకారు మార్కెట్ రేటు తొమ్మిదివేలుంది గనుక అంతకు ఎక్కువ పెట్టే ఎకరం తొమ్మిదిన్నర వేలకి కొంటానని కబురు పెట్టాడు. పోనీ మార్కెట్ రేటు గిట్టినా తనకు ముందు పని గడుస్తుందని అంగీకరించాడు! కనీసం ఆ ధర కూడా ఇవ్వకుండా ఏడువేలని చెప్పటం — నోటుకి ఆరువేలు చెల్లవేసుకోవటం — చివరికి అడిగిన కట్నం కూడా చాలకుండా చేతిలో పెట్టడం ఆయనకు దుఃఖాన్ని తెప్పించింది!

"అదేమిటి రంగనాథం గారూ! ఎకరం తొమ్మిది వేలకి ఎవరైనా కొంటున్నారుగా!" పెల్లుబికే దుఃఖాన్ని దిగ మ్రింగి హనుమంతయ్య అడిగాడు!

"చూడు హనుమంతయ్యా! ఇది తుఫానుల యుగం! పండిన పంట చేతి కంది వస్తుందనే ఆశ లేదు. భూమి ధర క్షణ క్షణానికీ పడిపోతుంది! జగన్నాథంగారు అన్నివిధాలా ఆలోచించి ఈ ధర నీ చేతిలో పెట్టాడు. పెళ్ళికి డబ్బులు చాలదంటావా మరలా పైకం అడిగి తీసుకో — ఎప్పుడో ఒకసారి తీర్చుకుందువుగాని ..."

"ఇంకా తీర్చుకొనేందుకు నా దగ్గ రేముంది?" దుఃఖాన్నీ, కోపాన్నీ మిళితం చేసి హనుమంతయ్య అడిగాడు.

"తీర్చగలిగితే అనేక మార్గా లుంటాయి!" రంగనాథం విషంగా నవ్వుతూ అన్నాడు! ఆ విషం నవ్వులోని గూడార్థం హనుమంతయ్యకు స్ఫురించింది! తాలిల నాటి రెండు దూలాల పెంకుటిల్లూ మనసులో మెదిలింది! అది జగన్నాథం గొడ్ల చావిడికి దగ్గరగా ఉండటం కూడా మనసులో మెదిలింది! హనుమంతయ్యకు ఆవేశం ముంచు కొచ్చింది! కానీ కళ్ళముందరి అవసరం గట్టిగా పెల్లుబికే ఆవేశాన్ని అణచివేసింది!




ఇప్పుడు తనకు అప్పు కూడా ఎవరీయరు. చేసమ్మ లేదని చిన షావుకారు కోపంగా ఉంటాడు. తాకు చేసిమ్మన సంగతి రంగనాథమూ, గురుస్వామీ పిచ్చి పట్టించి నక్కల్లా పూరి మొత్తానికి చాటుతారు. ఆ రెండో పిల్లకూడా దాటిపోతే ఎలాగో ఒకలా బతకొచ్చు. ఇంతా అయిపోయాక ఇంకా తనకా పెంకుటిల్లు ఏమీ ఒరగ పెట్టదు.

ఆ సమయంలో రాత్రి తనతో కొడుకు పోట్లాడటం గుర్తుకు వచ్చింది. వాడన్నదే నిజమనుకున్నాడు.

"నీకు తెలీదు నాన్నా! ఆ జగన్నాథం తేనె పూసిన కత్తి లాంటివాడు. మన అవసరా లెప్పటికీ అడు తీర్చడు. మన అవసరాల్ని కనిపెట్టి తన అవసరాన్ని తీర్చుకుంటాడు."

"ఆయనకు మనతో అవసర మేంటిరా?"

"మనతో ఆయనకు అవసరం లేదు. మన కున్న యకరంన్నరతో ఆయన కుంది. అది పోగా ఇంకా మిగిలిన ఈ పెంకుటింటితో ఉంది. . . అయినా మరి క్కావాలీ చదువును. . . నేను చదవనంటే బలవంతంగా అప్పు చేసి చదివించావు. ఇల్లులకగానే పండ గ్గాదు నాన్నా ఈ దేశంలో. చదవంగానే ఉద్యోగాలు రావు."

"అందుకు నేవేంచేయునురా. చదివించి ప్రయోజకుడ్ని చేద్దామనుకున్నాను. నీకో దారి దొరుకుతుందను కున్నాను."

"నాకు కాదు దారి...ఇక మనందరిదీ ఒకటే దారి. . . ఉన్నదంతా జగన్నాథానికి కట్టబెట్టి బజారున పడటం. . ."

హనుమంతయ్య కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. తనకు మొదటి నుండీ జగన్నాథమంటే ఒక విధమైన ప్రేమ. కానీ వాడికి మొదటినుండీ జగన్నాథమంటే కసి. జగన్నాథమంటే అలా ఎందుకు వాడావేశపడేవాడో హనుమంతయ్య కిప్పుడు పూర్తిగా అర్థమయ్యింది.

అర్థమయ్యే లోపు అంతా అయిపోయింది. ఏది ఏమైనా దాని పెళ్ళి ఆగిపోకూడదు.

మెట్లు దిగుతూ హనుమంతయ్య రంగనాథం కేసి అన్నాడు.

'తమరు రేపు పూళ్ళో ఉంటారా బాబూ.'

'ఏం. . . ఉంటాను.'

'ఏం లేదు మరలా ఒక నోటు వ్రాయాలి.'

రంగనాథం పెదవులు అటూ ఇటూ వూగింది.

• • •

రంగనాథం చేతిలోనూ, గురుస్వామి చేతిలోనూ చెరో ఏభై రూపాయలు పెట్టి జగన్నాథం ఇంట్లోకి పోయాడు.

రంగనాథమూ, గురుస్వామీ ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు. గురుస్వామి మెల్లిగా అన్నాడు.

'ఇదేమిటి? చెరో రెండు వందలూ ఇస్తానన్నాడుగ.'

రంగనాథం గుటకలు మింగాడు. అతని మెడ ముందు భాగంలో పొడుచు కొచ్చిన ఏదో ఎముక కిందికీ పైకీ అదే పనిగా కదిలింది.

అతని దృష్టి జగన్నాథం భవంతి హాలు గోడకు వ్రేలాడుతున్న ఏదో మోడరన్ చిత్రం పైకి తనుకోకుండా పోయింది. అందులో ఒక సింహం ఒక ఎనుబోతుని ఎగబడి తింటుంది. దూరంగా రెండు నక్కలు సింహం తినగా మిగిలిన దాన్ని తినేందుకు తోక ఊపుకుంటూ కూర్చుని ఉన్నాయి.

ఎక్కడో పొదల చాటున కత్తుల్లా కొమ్ముల్ని పెంచుకుంటూ, ఆశ్చర్యంగా, ఆగ్రహంగ కళ్ళింతవి చేసుకుని ఎనుబోతు పిల్లలు దాక్కుని ఉన్నాయి. ఆ పిల్లల్ని గమనించకుండా, రక్తం రుచి మరిగిన సింహం ఆత్రంగా మాంసాన్ని తింటుంది.

నక్కలు సగ్గాలం తమ వంతు మాంసాన్నీ రక్తాన్నీ బేరీజు వేసుకుంటూ నాలుకలు బయటికి తెరిచి కాచుకొక్కూర్చున్నాయి.

రంగనాథానికా బొమ్మ అర్థం కాకపోయినా గురుస్వామితో నవ్వుతూ అన్నాడు.

"పెంకుటిల్లుకూడా పూర్తి కానీయ్. అప్పుడడిగితే బాగుంటుంది. ఇప్పుడేం లాభంలేదు" —